ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

నరముల బలహీనతకు, శుక్ర నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక మనవ్యాధులకు చికిత్స చేయబడును.

పెండ్లిముందు-పెండ్లితర్వాతనంప్రదించండి

డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు.

గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3 ఫోన్: 74658

సంప్రతించువేళలు : ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు

[ఆదివారం అన్నత్రి పనిచేయును]

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123021

★★★ Telephones : 74212, 74343.

సంపుటి 14
సంచిక 217

విజయవాడ, ఫిబ్రవరి 9, 1974 శనివారం

4 పేజీలు
18 పైసలు

ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శనము
ఎడ్ల పందెములు

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా గోవాడ గ్రామంలో ఫిబ్రవరి 20వ తేదీ మహాశివరాత్రి నాడు ప్రారంభమగును. ఆరు సైజులలో బండి, బండ పందెములు జరుపబడును.

ఇట్లు,
ఆహ్వాన సంఘం.

"బ్రిటన్, అమెరికాల చర్య హిందూ మహాసముద్ర ప్రాంతం భద్రతకు ప్రమాదకరం"

గార్షియాదీవిలో సైనిక స్థావరం ప్రతిపాదనపై రష్యన్ పత్రిక విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 8— గార్షియా దీవిలో భారీ సైనిక స్థావరాన్ని నెలకొల్పాలన్న ప్రతిపాదన హిందూమహాసముద్రం ప్రాంతం భద్రతకు ప్రమాదాన్ని సృష్టిస్తున్నదని సోవియెట్ యూనియన్ నిన్న అమెరికా, బ్రిటన్‌లను నిశితంగా విమర్శించింది.

హిందూ మహాసముద్రంలో అమెరికా దన్ని ప్రభుత్వ వార్తా పత్రిక ఇజ్వెస్తియా పన్నిన నౌకాదళం చొరబడడం ఆందోళన కరంగా సోవియెట్ ప్రభుత్వం పరిగణిస్తున్న దని పేర్కొన్నది.

బ్రిటన్, అమెరికాలు కొత్తగా రూపొందించిన పథకంలో అక్కడి అణుజలాంతర్గాములకు నౌక స్థావరం, పెద్దఎత్తున వైమానిక స్థావరం నెలకొల్పడానికి అవకాశం కల్పించారని ఆవార్తా పత్రిక పేర్కొన్నది.

ఇండియా తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— గార్షియా దీవిలో నౌకా, వైమానిక స్థావరాన్ని నెలకొల్పడంపై అమెరికా, బ్రిటన్‌ల మధ్య జరిగిన ఒప్పందంపట్ల ఇండియా తన తీవ్ర ఆందోళన వ్యక్తపరచింది.

జాతీయ బ్రిటిష్ హైకమిషనర్, అమెరికా దౌత్యోద్యోగిని రెండు రోజుల క్రితం విదేశాంగశాఖ కార్యాలయంలోకి పిలిపించి ఇండియా ఆందోళనను వ్యక్త పరిచారు.

ఇది ఇలావుండగా హిందూమహా సముద్రంపై సమితి అడ్‌హాక్ కమిటిచైర్మన్‌కు పూర్తి సహకారాన్ని అందజేయగలమని ఇండియా హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

ఇండోనీసియా నిరసన

గార్షియా దీవిలో నౌకా, వైమానిక స్థావరాలు నెలకొల్పడాన్ని బ్రిటన్, అమెరికాకు మలేసియా, ఇండోనీసియాలు తమ ప్రాతిపాదికత్వాన్ని తెలియజేయగలవని కౌలాలంపూర్‌లో అక్కడివర్గాలవారు చెప్పారు.

బ్రిటన్ ఆరోపణ

నైరోబి, ఫిబ్రవరి 8— గార్షియా దీవిలో సైనిక, వైమానిక, నౌకా స్థావరా

(మిగతా 2వ పేజీలో)

లోకం తీరు

"బాబోయ్ నేను రౌడీనికాదు, సినిమాకు వెళ్ళివస్తున్నాను, ఇదిగో టిక్కెట్టు ముక్క !"

అమెరికా విదేశ సహాయ కార్యక్రమంలో పెద్ద కోత

విదేశసంబంధాల కమిటీచే తీర్మానం ప్రతిపాదన

వాషింగ్టన్, ఫిబ్రవరి 8 — అమెరికా విదేశసహాయ కార్యక్రమంలో అధికభాగాన్ని ఛద్దుచేస్తూ సెనెట్ విదేశ సంబంధాల కమిటీ చైర్మన్ నిన్న ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ తీర్మానాన్ని కాంగ్రెసు ఆమోదించిన పక్షంలో అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ ప్రారంభించిన అయింది. ఆర్థిక సహాయ కార్యక్రమాలలో అత్యధిక భాగానికి వచ్చే ఎనిమిది నెలలలో స్వస్తి చెప్పవలసి వుంటుంది.

డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ జె. డబ్ల్యు. ఫుల్‌బ్రైట్ మాట్లాడుతూ కొత్త విదేశ సహాయ కార్యక్రమాన్ని రూపొందించడానికి కాంగ్రెసు, నిక్సన్‌కు కొంత వ్యవధి అవసరం తీసుకోవలసి వచ్చాయి. అయితే ఆ విధానం అమెరికా ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా వుండాలని ఫుల్‌బ్రైట్ అన్నారు.

విదేశపరికరాల పెద్దఎత్తున విదేశ సహాయ కార్యక్రమాలను అమెరికన్ కాంగ్రెసు బలపరచడంలేదని లోగడ చేసిన హెచ్చరికలను నిక్సన్ ప్రభుత్వం నిర్లక్ష్యంచేసి-దని ఫుల్‌బ్రైట్ అన్నారు.

విదేశసహాయం కార్యక్రమం క్రింద 2550 కోట్ల రూపాయల మేరకు అంద చేయాలన్నది నిక్సన్ ప్రభుత్వం లక్ష్యమని అయితే ఈ తీర్మానాన్ని ఆమోదించిన పక్షంలో ఈ సహాయంలో 1725 కోట్ల మేరకు తగ్గగలదని ఫుల్‌బ్రైట్ చెప్పారు.

పాకిస్తాన్‌కు అదనపు సహాయం

పాకిస్తాన్‌కు మరి 7 దేశాల సహాయ కార్యక్రమాలకు అదనంగా 152 కోట్ల రూపాయల మేరకు సహాయం చేయడానికి నిక్సన్ ప్రభుత్వం అధికారమిస్తూ ప్రతిపాదించిన బిల్లు అమెరికన్ కాంగ్రెసు చట్టాలలో ఎదిగింది.

దానిని సాధ్యమైన ప్రతి విధాల సహ విదేశ వ్యవహారాల సంఘం పరిపక్వకరంగా బాయిదా వేసింది.

అమెరికా సహాయం: "ప్రావ్దా" వ్యాఖ్య

అమెరికా సహాయాన్ని తమ విధానాలకు బాహాటంగా బలపరచేవారికి లేదా తమ పక్షపు మొగ్గలవారని అనుకోనేవారికి మాత్రమే అందచేస్తున్నదని "ప్రావ్దా" వ్యాఖ్యానించినట్టు టాస్ తెలియజేసింది.

అమెరికా రక్షణ మంత్రి షెల్సింగర్ ప్రకటన

ఉత్తర అట్లాంటిక్ దక్షిణ వ్యవస్థలో పెద్ద ఎత్తున అమెరికన్ సైన్యం వుండిన పక్షంలో పశ్చిమ యూరప్‌పై సోవియెట్ యూనియన్ రాజకీయ, సైనిక ఆధిపత్యం సంపాదించగలదని అమెరికా రక్షణ మంత్రి జేమ్స్ షెల్సింగర్ నిన్న వాషింగ్టన్‌లో చెప్పారు.

త్వరలో ఇండియాకు రెండు సోవియెట్ బృందాల రాక

మాస్కో, ఫిబ్రవరి 8— రాబోవు రెండు వారాలలో సోవియెట్ యూనియన్ నుంచి ఆర్థిక నిపుణులతో కూడిన కనిపం రెండు ప్రవాస బృందాలు ఇండియాకు రానున్నాయి. క్రిందట నవంబర్‌లో సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ బ్రెజ్నేవ్ ఇండియా సందర్శించినప్పుడు అమోదించిన ఇండో - సోవియెట్ ఆర్థిక సహకార కార్యక్రమంలోని మరిన్ని అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకొనడం ఈప్రతినిధివర్గాల రాక ప్రధానోద్దేశం.

ఈ రెండు ప్రతినిధివర్గాలలో ఒకటి వ్యవసాయ ఎరువుల గురించి పరిశీలిస్తుంది. గొర్రెల పెంపకంలో షుగర్ బీట్ హార్వెస్టింగ్‌లో ఇండియాకు సోవియెట్ యూనియన్ చేయాల సహాయసహకారాల గురించి వీరు చర్చలు జరుపుతారు.

రెండవ ప్రతినిధివర్గం యంత్రపరికరాల పరిశ్రమలో ఉత్పత్తి పెంపొందించడంలో సహకారావకాశాల గురించి పరిశీలిస్తుంది.

భూగర్భ శాస్త్రవేత్తలతోకూడిన మరి రెండు బృందాలుకూడా అధ్యయనంచేయడానికి ఇండియాకు రానున్నాయి.

భూగర్భహైడ్రోలిక్ నిపుణులైన స్కైలాబ్ వీరులు

హ్యూస్టన్, ఫిబ్రవరి 8 — 12 వారాల క్రితం భూమండలంనుంచి ఇయలుదేరి వెళ్ళి నప్పటికంటె ఉత్సాహవంతులై వున్న స్కైలాబ్ యాత్రికత్రయం నిన్న తమ రోదసి ప్రయోగాలలో అధికభాగాన్ని చిత్రచిరకాలంగా మానివేసి, తిరుగు ప్రయాణానికి సర్వసన్నద్ధులైనారు. వారు రేపు ఉదయం ఎనిమిదికి సముద్రంలో దిగుతారు

వారు బాల ఆరోగ్య వంతులై వున్నారని, మానవుడు భారరహిత స్థితిలోవుండి, ఒక ఏడాది, అంతకంటె ఎక్కువకాలం-అంగారక గ్రహానికి వెళ్ళడానికి అవసరమైనంతకాలం ప్రయాణం చేయడం సాధ్యమవగలదని డాక్టర్లు అభిప్రాయ పడుతున్నారని తెలుస్తున్నది.

రైస్ మిల్లుల, హాల్లర్ల పని గంటలు తగింపు

రోజుకు 9 గంటల పరిమితి విధిస్తూ ఉత్తర్వు

హైదరాబాద్, ఫిబ్రవరి 8— షెల్లర్లు షెల్లర్ - హాల్లర్లు ఇక నుంచి రోజుకు తొమ్మిది గంటలు మించి పనిచేయరాదని రాష్ట్ర ప్రభుత్వం పన్న ఉత్తర్వు జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ షెల్లర్, షెల్లర్-హాల్లర్ మిల్లుల (వ్యాపారేతర) (పని గంటల చట్టం) ఉత్తర్వు, 1973 ప్రకారం షెల్లర్, షెల్లర్-హాల్లర్ మిల్లులలో పనిచేసే కార్మికులకు ఒక పని దినానికి గరిష్ఠంగా 9 గంటలు పనిచేయడానికి అనుమతి ఇస్తూ ఈ ఉత్తర్వు జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ షెల్లర్, షెల్లర్-హాల్లర్ మిల్లుల (వ్యాపారేతర) (పని గంటల చట్టం) ఉత్తర్వు, 1973 ప్రకారం ఎ షెల్లర్, షెల్లర్-హాల్లర్ మిల్లులలో పనిచేసే కార్మికులకు ఒక పని దినానికి గరిష్ఠంగా 9 గంటలు పనిచేయడానికి అనుమతి ఇస్తూ ఈ ఉత్తర్వు జారీ చేసింది.

27 కోట్ల ఫ్రాంక్‌ల ఋణం

ఫ్రాన్స్‌చే ఇండియాకు మంజూరు

పారిస్, ఫిబ్రవరి 8— ఫ్రెంచ్ వస్తువులను, ఇతర సర్వీసులను కొనుగోలు చేసేందుకు 27.40 కోట్ల ఫ్రాంకుల (2.49 కోట్ల పౌండ్లు) ఋణాన్ని ఫ్రాన్స్ ఇండియాకు మంజూరు చేసినట్టు నే డిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

గత నాలుగు సంవత్సరాలలో ఇండియాకు ఫ్రెంచ్ సహాయం రెట్టింపుఅయింది. ఫ్రెంచ్ సహాయంలో దాదాపు సగం మొత్తాన్ని సరిక్రమంలోనూ, భారీ పరికరాల కమిత్తం ఖర్చుచేస్తారు.

రాజమండ్రి కళాశాల విద్యార్థుల సమ్మె

రాజమండ్రి, ఫిబ్రవరి 8— జనరల్ బయాలజీ, జనరల్ మాథమెటిక్స్ సర్వం ధంగా ప్రవేశ పెట్టినందుకు నిరసనగా సమ్మె చేస్తున్న జూనియర్ ఇంటర్ విద్యార్థుల పట్ల సానుభూతిగా నే డిక్కడ ఆంధ్ర కేసరి వెంటినరీ జూనియర్ కళాశాలలోని మొత్తం 400 మంది విద్యార్థులు తమ తరగతులకు గైరుహాజరు అయ్యారు.

వీరేశలింగం జూనియర్ కళాశాల విద్యార్థులు జరుపుతున్న నిరవధిక సమ్మె నేడు అయిదవ రోజులో ప్రవేశించింది.

సీలేరు ప్రాజెక్టు కంట్రాక్టుల కుంభకోణంపై విచారణ

విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ రాజారామ్ ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌ప్రాజెక్టు నిర్మాణ పనులలో 1.75 కోట్ల రూపాయల మేరకు అవకతవకలు జరిగినట్టు చెప్పబడుతున్న కుంభకోణంపై ఉన్నతస్థాయి దర్యాప్తుకు విద్యుత్శక్తిశాఖ మంత్రి శ్రీ జి. రాజారాం నేడు ఉత్తర్వు జారీ చేశారు.

విద్యుత్శక్తి కార్యదర్శి కొందరు ఇంజనీర్లను ఆకర్షించి కంట్రాక్టర్లు కార్యాలయ ప్రవర్తనలో పట్టిన మచ్చిని కొండచార్లుగా చూపించి 1.10 కోట్ల రూపాయలు ప్రభుత్వంనుంచి తీసుకున్నారనే అభియోగం వుంది

మరి 65 లక్షలు వసూలుగా ఇవ్వాలన్న కంట్రాక్టర్ల విజ్ఞప్తి విద్యుత్శక్తి బోర్డులో పరిశీలనలో వుంది

ఈ అవకతవకల గురించి ఆంధ్రసేన నాయకులు శ్రీ ఎన్. వీర్వయ్యనాయుడు శ్రీ వి. సూర్య భాస్కరరావు, శ్రీ జె. దుర్గాప్రసాద్‌లు మంత్రికి సమర్పించిన సంయుక్త విజ్ఞప్తి పత్రంలో వివరించారు.

మెయిన్‌డాం పదమంచి పవర్‌హౌస్‌కు కాల్వ త్రవ్వడానికి కొలత ఐదు కోట్ల రూపాయల వ్యయంతో ఎస్టిమేటువేశారు. కంట్రాక్టరు కొంత పని జరిగిన తర్వాత త్రవ్విన మట్టిని కొండరాయిగా చూపించి, మరి కోటిరూపాయలు పరిహారంగాకోరారు. ప్రభుత్వం ఈ సొమ్ము చెల్లించింది.

అంతకుముందు తమ మాటవిననందువలన ఒక ఇంజనీయరు రాత్రికిరాత్రి బదిలీచేయబడినట్టుకూడా కంట్రాక్టరుపై ఒక అభియోగం వుంది. అదే కంట్రాక్టరు మరి 50 లక్షలు ఇవ్వవలసిందిగా చేసిన విజ్ఞప్తి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వుంది.

42 లక్షల రూపాయలు వ్యయమయ్యే మరొక పనిలో, కంట్రాక్టర్లు పైనచేసిన ఎత్తుగడతోనే పది లక్షలు అదనంగా ప్రభుత్వంనుంచి పొందారు మరి 15 లక్షలు చెల్లింప వలసినదిగా వారుచేసిన విజ్ఞప్తి పెండింగ్‌లో వుంది.

రైల్వే ఉద్యోగుల సమాఖ్య సమ్మెవాయిదా

నాగపూర్, ఫిబ్రవరి 8— ఈనెల 27వ తేదీనుంచి జరుపదలచిన సాధారణసమ్మెను అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య, తిరిగి ప్రకటించేంతవరకు వాయిదావేయాలని నిర్ణయించారు

సమాఖ్య జనరల్ కౌన్సిల్ ఇక్కడ రెండు రోజులపాటు సమావేశమై వివిధ రైల్వే ఉద్యోగులు సమ్మెకిదీ మార్గాలని చేసిన సూచనను పరిశీలించి. సమ్మె వాయిదావేయాలని నిర్ణయించింది.

రెండేళ్ళ సర్వీసుగల కాలేజి టీచర్ల ఉద్యోగాలు

రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 8— కడచిన సంవత్సరం జనవరినాటికి విరామంలోగాని, విరామంలేకుండాగాని ఒకసారి రెండు సంవత్సరాల సర్వీసువున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జాబ్రాలిక అసిస్టెంటు లెక్చరర్లు, ట్యూటర్లు, డెమాన్‌స్ట్రేటర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

అర్హులై సర్వీసులో వున్న అసిస్టెంట్ లెక్చరర్లకు చెందగాని, ఇంటర్వ్యూగాని ఏర్పాటు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను కోరింది. పబ్లిక్ సర్వీసు కమిషన్ అందుకు అంగీకరించడం జరిగింది.

టీచర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీ కె. నరసింహారావు, శ్రీ కె. జయశంకర్ ఒక పత్రికా ప్రకటనచేస్తూ, రాష్ట్రం అంతటా గల 399 మంది టీచర్లలోను 284 మంది ప్రభుత్వం తీసుకొన్న ఈ మార్పువలన లాభం పొందగలరని పేర్కొన్నారు.

కాలేజి టీచరు ఎంతగానో మరణవడుతున్న సమస్యను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిష్కరించినందుకు వారు ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం వర్తించని మిగతా 100 మంది టీచరు కూడా రెగ్యులరైజ్ చేయబడుతారన్న ఆశాభావాన్ని వారు వెలిబుచ్చారు.



న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ మానవ సమైక్య మహాసభలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

రాయలసీమలో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల నిర్మాణం పరిపూర్తికి నిధులు

తిరుపతి సదస్సులో ముఖ్యమంత్రి హామీ

తిరుపతి, ఫిబ్రవరి 8— రాయలసీమలో పెండింగ్‌లోవున్న అన్ని ప్రాజెక్టులఅవసరాలకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో తగినన్ని నిధులు సమకూర్చగలమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నే డిక్కడి హామీ ఇచ్చారు.

వ్యవసాయావసరాలకు నీటిని పొదుపుగా వాడుకోవడం ఎక్కువగా వినియోగించేందుకు ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రణాళికలు, పరిశోధనా కార్యకలాపాలలో సమన్వయంతో కృషిచేయాలని ముఖ్యమంత్రి నేడు పిలుపునిచ్చారు

ముఖ్యమంత్రి భారత వ్యవసాయ విశ్వవిద్యాలయాల సంఘం ఆయిదవ సదస్సును నే డిక్కడి ప్రారంభించారు

ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెట్టవలసిన ధనం పెట్టబడిపెట్టడం, పక్క ప్రాంతాలు సాగులోకి తీసుకురావడం జరిగినప్పటికీ, ప్రస్తుతం మనకు వున్న ఇరిగేషన్ పథకాలను పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నామని శ్రీ వెంగళరావు స్పష్టం చేశారు.

కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించడంలో కొన్ని చిక్కులు వున్నాయని. అయితే, ఋణసదుపాయాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వున్న మన దేశంలో, ప్రతి బొట్టు నీరు కూడా వ్యర్థకానియరాదని, ఇందుకు ఇంజనీర్లు సెంటిమెంటు గుర్తించి కృషి చేయాలని ఆయన అన్నారు

ప్రస్తుతం మన ప్రాజెక్టులు క్రింద వున్న ఇరిగేషన్ సిస్టమ్ నీరు వృథా అయ్యే పద్ధతిలో వున్నదని భావించబడుతుంది. మరింత కట్టుదిట్టంగా నీటి వినియోగానికి అనువైన పద్ధతులు చేపట్టడంద్వారా ఎక్కువ ఎకరాలకు పొందవచ్చునని ఆయన సూచించారు.

రానున్న సంవత్సరాలలో వర్షాభావం పరిస్థితిని ఎట్టుకోవడం, ఆహారం దిగుమతులకు స్వస్తి చెప్పడం అనే లక్ష్యాలతో వ్యవసాయ శాస్త్రవేత్తలు, విస్తరణోద్యోగులు, పౌర ఉద్యోగులు, రైతులు సమన్వయ కృషి జరపడం ద్వారా దేశానికి వ్యవసాయం కంటా మనిన ప్రాతిపదిక చేకూర్చడం ఈనాడు అవసరం చేపట్టవలసిన కార్యక్రమం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

పంటల దిగుబడిని అధికం చేసేందుకు ప్రణాళికలు రూపొందించడంలోను, వాటిని అమలుపరచడంలోను సమన్వయం సమకూర్చడానికి అనువైన యంత్రాంగం ఏర్పరచడాన్ని ఆయన సూచించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వ శాఖల విస్తరణ విభాగాల మధ్య సమన్వయం కొరవడిందన్నట్లు ఆయన విచారం వ్యక్తంచేశారు. ఈ స్థితిని చక్కదిద్దవలసివున్నదని చెప్పారు.

తూర్పు గోదావరి జిల్లాలో ఫ్లైవుడ్ తయారీ ప్రాజెక్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— తూర్పు గోదావరి జిల్లా, రంపా ఏజెన్సీలో ఫ్లైవుడ్ ఉత్పత్తిచేయడానికి పరిశ్రమ రంగంలో ఒక ప్రాజెక్టును నెలకొల్పడానికి గోదావరి ప్లైవుడ్స్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థకు రాష్ట్ర వాణిజ్యమాభివృద్ధి సంస్థ ఒక ఒప్పందం కుదుర్చుకున్నది.

సుమారు కోటి రూపాయల వ్యయంతో రాజమండ్రికి 40 మైళ్ళ దూరంలో దీనిని నెలకొల్పుతారు.

ఇక్కడి నెలకొల్పబడుతున్న మిల్లు సంవత్సరానికి 15 లక్షల ఎకరపు మీటర్ల ఫ్లైవుడ్‌ను తయారు చేస్తుంది.

గుజరాత్‌లో మరొక మంత్రి రాజీనామా

అహ్మదాబాద్, ఫిబ్రవరి 8— గుజరాత్ విద్యా, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ మనీభాయ్ వరోర్ తమ రాజీనామాను ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌కు పంపారు. ఒక ప్రతిని గవర్నర్‌కు కూడా పంపినట్టు విడిగా పత్రికా ప్రకటన వెలువడుతున్నది.

విద్యార్థి ఎదుర్కొనబడ్డ పోలీసుల అత్యాచారాలకు కారణంగా ఈయన రాజీనామా చేశారని తెలుస్తున్నది.

విద్యార్థి ఉద్యమాలపట్ల

1971 ఫిబ్రవరి 6 శనివారం	19 ఫిబ్రవరి 10 ఆదివారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ బహుళ తదియ రా॥ 11 39 వర్జ్యం రా 7 3 నుంచి 9 06 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ ॥ చవితి రా॥ 10 26 ఉత్తర ఉ॥ 11 47 వర్జ్యం రా 8 03 నుంచి 9 7 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

"ఎవరిది పైచెయ్యి ?"

బ్రిటన్‌లో ఎవరిది పైచెయ్యి? బొగ్గుగని కార్మికులదా, ప్రభుత్వానిదా ? ఈ ప్రశ్నకు ప్రజల సమాధానాన్ని కోరుతూ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ ఈనెల 28 వ తేదీన ఎన్నికలు జరపడానికి నిర్ణయించారు. పార్లమెంటును దాని కాలపరిమితి ముగియకుండానే రద్దు చేశారు.

బొను. పదమూడు వారాలుగా బొగ్గుగని కార్మికుల ఆందోళనతో బ్రిటన్ అపూర్వమైన సంక్షోభానికి లోనౌతున్నది. తమ జీతాలను నూటికి 30 వంతులు హెచ్చించాలని కోరుతూ 270 వేలమంది బొగ్గుగని కార్మికులు "ఓవర్ టైమ్" చేయడానికి నిరాకరించారు. ఆ విధంగా వారికి జీతాలను హెచ్చిస్తే ఇప్పటికే విపరీతమైన ఇన్‌ఫ్లేషన్‌కు లోనౌతున్న బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ మరింత దెబ్బతిని పోగలదని వారి కోర్కెను ప్రభుత్వం నిరాకరిస్తున్నది. అంతే కాదు, బొగ్గుగని కార్మికులకు జీతాలను హెచ్చిస్తే మిగిలిన పరిశ్రమలలోని కార్మికులు కూడా ఇదేకోర్కెపై ఆందోళన ప్రారంభించ వచ్చునని దాని భయం.

బ్రిటన్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నూటికి 60 వంతులు బొగ్గుపై ఆధారపడి వున్నది. బొగ్గు గనులలో జీతాలు చాలా తక్కువ స్థాయిలో వున్నందున వాటిలో పనిచేయడానికి హెచ్చుగా కార్మికులు ముందుకురారు. ఉన్నవారినే "ఓవర్ టైమ్" పనిచేయించి సరిపెట్టుకోవాలి క్రిందటి నవంబరు నుంచి కార్మికులు ఓవర్ టైమ్‌కు నిరాకరించినందున చాలినంత బొగ్గు ఉత్పత్తికాక, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గిపోయింది.

దీనితో పరిశ్రమలకు, మొత్తం ప్రజానీకానికే తీవ్రమైన ఆఘాతం తగిలింది. హీత్ ప్రభుత్వం దేశంలో ఆత్యయిక స్థితిని ప్రకటించింది పరిశ్రమలకు, వ్యాపార సంస్థలకు నూటికి 35 వంతుల చొప్పున విద్యుచ్ఛక్తి సరఫరాలో కోత విధించింది. అది కూడా చాలదని, కిందటి జనవరి మాసారంభం నుంచి వారానికి మూడు రోజుల పనిపద్ధతిని ప్రవేశపెట్టింది

ఇందువల్ల ఈ పద్ధతిని ప్రవేశపెట్టిన మొదటి మూడు వారాలలోనే పారిశ్రామికోత్పత్తికి నూరుకోట్ల డాలర్ల నష్టం సంభవించిందట. లక్షలాది కార్మికులను "లే ఆఫ్" చేయడంతో నిరుద్యోగం ఎన్నడు లేనంత విపరీత స్థాయికి పెరిగిపోయింది.

ఇంతేకాదు. ఇప్పటి వరకు బొగ్గుగని కార్మికులు "ఓవర్ టైమ్" పనిసే నిరాకరిస్తున్నారు. కాగా, రేపు ఆదివారంనుంచి పూర్తిగా సమ్మె చేయడానికి నిశ్చయించారు. దీనితో ప్రస్తుత సంక్షోభం పరాకాష్ఠకు చేరుకో బోతున్నది. కార్మికులు కోరుతున్నదానికి, ప్రభుత్వం ఇవ్వజూపిన దానికి మధ్యమ మార్గంగా కొన్ని రాజీ ప్రతిపాదనలు రాకపోలేదు. కాని, వాటిని ఉభయపక్షాలు తిరస్కరించాయి.

ముఖ్యంగా ప్రధాని హీత్ ఈ సమస్యను తన ప్రతిష్ఠకు సంబంధించినట్టిదిగా తీసుకున్నారు. ఆయన నెదుర్కొంటున్న సమస్య ఇదొక్కటే కాదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పెట్రోల్ కొరత, పారిశ్రామిక రంగంలో అరాజకస్థితి, ఉత్పత్తి మందగింపు, విదేశీ వాణిజ్యంలో గరిష్ఠ స్థాయిని చేరుకున్నలోటు — ఈ చికాకు లన్నిటి మధ్య ఆయన కొత్తగా ఎన్నికలు జరిపి ప్రజల తీర్పును కోరడానికి నిశ్చయించారు.

ఎన్నికలలో విజయం ఎవరిని వరించనున్నది ? కన్సర్వేటివ్ పార్టీనా, లేబర్ పార్టీనా ? ఏ పార్టీ గెలిచినా, దేనికి ప్రమాదమేనని ఒక బ్రిటిష్ జర్నలిస్టు చమత్కరించాడట. నిజమే. ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత ఎన్నడు ఎరుగనన్ని సమస్యలు బ్రిటన్‌ను నేడు ఎదుర్కొంటున్నాయి. వాటి పరిష్కారం ఏ పార్టీ ప్రభుత్వానికైనా శక్తికి మించిన పనే కావచ్చు.

గుజరాత్‌లో నలుగురు మంత్రుల బర్తరఫ్

అహ్మదాబాద్, ఫిబ్రవరి 7— ప్రభుత్వ రాజీనామా చేయాలని కోరుతూ మెమొరాండం సమర్పించిన నలుగురు మంత్రులను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్న తన సూచనను గవర్నర్ శ్రీ విశ్వనాథన్ ఆమోదించినట్టు గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ నేటి రాత్రి ప్రకటించారు.

న్యాయ శాఖ మంత్రి శ్రీ దివ్యకాంత్ నానావతి తనకు మెమొరాండం అందచేసిన సమయంలో నలుగురు మంత్రులు రాజీనామాలు సమర్పించాలని తాను సూచించినట్టు శ్రీ పటేల్ విలేకరులతో చెప్పారు.

రాజీనామాలు తనకు అందనందున వారిని మంత్రివర్గంనుంచి తొలగించవలసిందిగా తాను గవర్నరుకు సిఫార్సు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

శ్రీ చిమన్‌భాయ్ పటేల్ నేటి రాత్రి గవర్నర్‌ను కలుసుకున్నారు. తిరుగుబాటు వర్గీయులైన మంత్రుల అల్టిమేటంవల్ల ఏర్పడిన పరిస్థితి గురించి ఆయన గవర్నర్‌తో చర్చించి వుండవచ్చునని భావిస్తున్నారు.

మంత్రుల రాజీనామాలు స్వీకరించడానికి కూడా ఆయన ప్రయత్నించారని. అయితే వారు దానికి విరాకరించారని తెలుస్తున్నది. కలుసుకుని మెమొరాండం సమర్పించిన శ్రీ దివ్యకాంత్ నానావతి చెప్పారు.

తమ మాదన మేరకు మంత్రివర్గం రాజీనామాను ముఖ్యమంత్రి సమర్పించాలని పక్షంలో ఆయన పదవి నుంచి వైదొలగేలా అహింసా విధానంలో కూడిన ఆందోళన చేస్తామని వారు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

అసెంబ్లీలో తొలగించడంలో శ్రీ పటేల్ ప్రభుత్వం విఫలం అయినదని శ్రీ అమూల్ దేశాయ్ అన్నారు.

అల్టిమేటంలో మొత్తం 15 ఆరోపణలు చేశారు.

పత్రికా విలేకరుల సమావేశంలో మొత్తం నలుగురు మంత్రులు వున్నారు శ్రీ దేశాయ్ మిగిలిన అందరి తరపున మాట్లాడారు.

పార్టీ ప్రజాశ్రేయస్సే తాము ఈ చర్య గైకొంటున్నామని. అందువల్ల పార్టీ నుంచి తాము రాజీనామా చేసే ప్రశ్నే లేదని ఆయన అన్నారు.

ఇంత ఆలస్యంగా ఎందుకు చర్య గైకొంటున్నారని ప్రశ్నించగా, శ్రీ పుణ్యశ్లోక్ ఓఝా మంత్రివర్గాన్ని కూలద్రోయడంలో శ్రీ పటేల్‌తో చేతులు కలిపినవుడే నిర్దాంత రాజకీయాలనే అమోదించినట్టు కుట్ర రాజకీయాలను పాటించలేదని ఆయన చెప్పారు.

గుజరాత్‌లో రక్తపాతాన్ని నివారించడానికి రాజీనామాను కోరుతున్నట్టు మెమొరాండంలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో సాధారణ పరిస్థితి పునరుద్ధరించడంలో ముఖ్యమంత్రి విఫలం అయినట్టు విశదపరచారు.

కాంగ్రెస్ హైకమాండ్ ఆందోళన

నలుగురు మంత్రులు అల్టిమేటమ్ ఇవ్వడంలో గుజరాత్‌లో ఏర్పడిన నూతన పరిణామాలపట్ల కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆందోళన చెందుతున్నది.

తిరుగుబాటు వర్గీయులు సృష్టించిన సంక్షోభాన్ని ముఖ్యమంత్రి పరిష్కరించలేకపోతే రాష్ట్రపతిపాలన విధించడం తప్ప గత్యంతరంలేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ముగ్గురు ఎం.ఎల్.ఎ.ల హర్షం

ప్రస్తుత ప్రభుత్వం రాజీనామాచేయాలన్న నలుగురు మంత్రుల సూచనపట్ల మాజీ మంత్రి శ్రీ కాంతా మెహతాతోపాటు ముగ్గురు ఎం. ఎల్. ఎ.లు హర్షం ప్రకటించారు.

నలుగురు మంత్రుల పైఖరి, ప్రజల ఇబ్బందులు ఎంత తీవ్రంగా వున్నాయో తెలుపుతున్నదని వారు ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.

ఆర్థిక మంత్రి శ్రీ అమూల్ దేశాయ్ నేడు గవర్నర్ శ్రీవిశ్వనాథన్‌ను కలుసుకుని మెమొరాండం ప్రతిని అందచేశారు.

ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల సంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 8— ఇటీవల హైదరాబాదులో జరిగిన ఒక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల సంఘం ఏర్పాటయింది. ఇందులో హౌస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు వున్నారు.

హౌస్ సర్జన్లకు ఉచిత వసతి సదుపాయం కల్పించాలన. (రాష్ట్రంలో కొన్ని కాలేజీలు ఇలాంటి సదుపాయం కల్పించడంలేదు) నెలవారి వేతనం 450 రూపాయలు ఇవ్వాలని భారత వైద్య మండలిలో సవరణ చేసుకున్నపోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులను వైద్యులుగా గుర్తించాలని, గ్రేడెడ్ రెసిడెన్సీ కార్యక్రమం ప్రవేశపెట్టాలని, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అన్ని కాలేజీలలో ఉచిత వసతి సదుపాయం కల్పించి, కేంద్ర సంస్థలతో సమానంగా వేతనాలు చెల్లించాలని, మెడికల్ రిలీఫ్, ఇన్సూరెన్స్ పథకాలు ప్రవేశపెట్టాలని, సంఘం ముఖ్యకోర్కెలు.

సంఘం అధ్యక్షుడు డాక్టరు టి. గోపాలరావు డాక్టర్ల న్యాయమైన కోర్కెల సాధనకు ఈ సంఘంలో చేరవలసిందిగా సీనియర్ అసిస్టెంట్ సర్జన్లకు విజ్ఞప్తిచేశారు.

సంఘం కార్యవర్గం: అధ్యక్షుడు: డాక్టరు టి. గోపాలరావు. ప్రధాన కార్యదర్శి: డాక్టరు ఇంద్రమోహన్. ఆంధ్ర. ఉస్మానియా. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతాలకు ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డాక్టర్ కె కిషోరేదాబు, డాక్టర్ కె శ్రీనాథరెడ్డి. డాక్టర్ రవీంద్రకుమార్. కోశాధికారిగా డాక్టర్ డి. దిలీప్ ఎన్నికయ్యారు.

కార్యవర్గం సభ్యులు ఇద్దరిని ఎల్లుండి ఢిల్లీలో జరుగనున్న అఖిలభారత జూనియర్ డాక్టర్ల సమావేశానికి హాజరయ్యేందుకు పంపారు.

ఆర్థిక సంక్షోభానికి పరిష్కార మార్గాలు

కనుగొనాలని శ్రీ కరుణానిధి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 8— పార్టీలను దృష్టిలో పెట్టుకోకుండా, క్షీణిస్తున్న దేశ ఆర్థిక వ్యవస్థకు పరిష్కారమార్గం కనుగొనవలసిందిగా ఎమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడిక్కడ జాతీయ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఆత్మవిశ్వాసం కోల్పోగలకన్న భయాన్ని శ్రీ కరుణానిధి వ్యక్తం చేశారు. డి. ఎం. కె. అన్నా డి.ఎం.కె. లపలియక గురించి ప్రస్తావించగా, అటువంటి ప్రయత్నంగాని, అవసరంగాని ఏర్పడలేదని ఆయన సమాధానం చెప్పారు. పెక్కుమంది తిరిగి తమ పార్టీలో చేరుతున్నారని ఆయన చెప్పారు.

కల్తీ నేరారోపణపై ఇరువురి నిర్బంధం

భాయపరుసూ హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" లీగల్ కరస్పాండెంటు)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— నగరంలోని ఆయిల్ మిల్లుల అరవిందకుమార్, లక్ష్మీవిలాసులను అంతరంగికి భద్రతా చట్టంక్రింద చేసిన నిర్బంధాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు భాయపరచింది. వారు పెట్టుకున్న హెబియస్ కార్పస్ పిటీషన్‌ను త్రోసివేశారు.

వేరుశెనగనూనె, వనస్పతిలో కల్తీచేస్తున్నారన్న ఆరోపణపై వీరిరువురిని జనవరి మొదటివారంలో అరెస్టుచేశారు.

నిత్యావసర వస్తువులను కల్తీచేసే ప్రమాదకరమైన చర్యలను చూస్తూ ఊరుకొనరాదని శ్రీ అవుల పాండురంగారావు, శ్రీ రామచంద్రరాజు సభ్యులుగా గల హైకోర్టు డివిజన్ బెంచి తీర్పులో పేర్కొన్నది.

డిసెంబర్ చివరలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్స్ కొన్ని దుకాణాలు, ఫ్యాక్టరీలపై ఆకస్మిక దాడి జరిపిన సందర్భంలో ఈ కేసులో నిందితులను నిర్బంధించారు.

వీరి ఫ్యాక్టరీలలో నిషేధించిన వేరుశెనగ నూనె, వనస్పతి కాంపౌండ్స్ పరిశీలనకు సమయంలో ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజమల్లు కూడా సమక్షంలో వున్నారు.

మాజీ పోలీసు అధికారికి ఆరు నెలల శిక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 8— గుంటూరు జిల్లా చెరుకుపల్లి పోలీసు సబ్ జాన్ స్పెక్టర్ శ్రీ వి. వెంకటస్వామికి హైదరాబాద్ స్పెషల్ జడ్జి ఆరు నెలల శిక్ష విధించారు.

ఒక కేసులో సహాయం చేయడానికిగాను ఒక వ్యక్తినుంచి 200 రూపాయలు లంచం అడిగివుచ్చుకున్నట్టు ఆయనపై కేసు రూపొందించబడింది.

రాష్ట్ర అవినీతి నిరోధక శాఖవారు ఈ కేసు దర్యాప్తు చేశారు.

ప్రధాని ఇందిర ఇంఫాల్ ఆగమనం

ఇంఫాల్, ఫిబ్రవరి 8— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం ప్రత్యేకవిమానంలో ఇక్కడకు వచ్చారు.

అమెకు విమానాశ్రయంలో మణిపూర్ గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ స్వాగతం చెప్పారు.

టోక్యో, ఫిబ్రవరి 7— జపాన్ పడే, పడే చేసిన విజ్ఞప్తుల దృష్ట్యా సింగపూర్ నుంచి నలుగురు కొరరిస్టులను తీసుకొని వస్తున్న విమానం తమ దేశంలో దిగడానికి అనుమతించనున్నట్టు జపాన్ నేడు ప్రకటించింది.

పెద్ద నగరాలను మించి విశాఖ, విజయవాడలలో జీవన వ్యయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 7— మెట్రోపాలిటన్ నగరాలైన బొంబాయి, మద్రాసు, కలకత్తా, ఢిల్లీలకంటె విజయవాడ, విశాఖపట్టణాలలో జీవన వ్యయం ఎక్కువగావున్నట్టు న్యూఢిల్లీలోని కేంద్ర గణాంక సంస్థ ద్వారా తెలుస్తున్నది.

పట్టణ ప్రాంతాలలో కాయకష్టం చేయకుండా ఉద్యోగాలు చేస్తున్నవారి ధరల సూచి 1970లో విజయవాడలో 175, విశాఖపట్నంలో 173 వుండగా, బొంబాయిలో 167, ఢిల్లీలో 173, మద్రాసులో 172, కలకత్తాలో 169 వున్నది.

ఆ తర్వాత రెండు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఈ రెండు పట్టణాలలో వినియోగదారుల ధరల సూచి, మద్రాసు మినహా మిగిలిన మెట్రోపాలిటన్ నగరాల కంటె ఎక్కువగా వున్నది.

1973 లో జనవరి, అక్టోబర్ నెలల మధ్య ఈ రెండు పట్టణాలలో వినియోగదారుల ధరల సూచి బొంబాయి, ఢిల్లీ, కలకత్తాల కంటె పది నుంచి ఇరవై పాయింట్ల వరకు ఎక్కువగా వుంది.

జీవనవ్యయం పెరిగినదృష్ట్యా విశాఖపట్నాన్ని "బి—2" నగరంగా స్థాయి పెంచాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఆందోళన చేస్తున్నారు.

ఆసియా దేశాలమధ్య వస్తువినిమయం ఒప్పందాలు

ఢిల్లీలో జరిగిన వాణిజ్య సమాఖ్య సదస్సు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— పెట్రోల్ సంక్షోభంవల్ల ఉత్పన్నమైన సమస్యను అట్టుకునేందుకు ఆసియా దేశాల మధ్య వస్తువుల ధరలలో గల వ్యత్యాసాలను తగ్గించడానికి. ఆ దేశాలు వస్తు మార్పిడి ఒప్పందాలు చేసుకోవాలని ఆసియా దేశాల వాణిజ్య సమాఖ్య ఆయా దేశాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

సమాఖ్య ఐదు రోజులపాటు ఇక్కడి సమావేశమై చివరి రోజున విడుదలచేసిన ప్రకటనలో ఆసియా దేశాల పెట్రోలే వనరులను పెరికిపెయిదాన్ని ప్రోత్సహించాలని సూచించింది. అందుకు తగిన పౌకర్యాలు కలుగజేయాలని కూడా సూచించింది.

ఆసియాదేశాల మధ్య ఆహార ధాన్యాలకు సంబంధించిన ఎగుడు దిగుడులను తగ్గించేందుకు "ఆసియా బఫర్‌స్టాక్" ఏర్పాటు చేయాలని సమాఖ్య సలహా ఇచ్చింది. ఆసియా రిజర్వుబ్యాంకు ఏర్పాటుకు సంబంధించిన అడ్డంకులను తొలగించాలని కూడా సూచించింది.

ఆసియా దేశాలమధ్య వాణిజ్య సంబంధాలు మెరుగుపడడానికి సాంకేతిక శిక్షణ, ఉమ్మడి కార్యక్రమాలు, రవాణా, రహదార్లు, విలాస యాత్రలవంటి సత్వరాభివృద్ధికగల అవకాశాలను పరిశీలించవలసిందిగా సదస్సు సమాఖ్యకు విజ్ఞప్తిచేసింది.

సదస్సుకు వివిధ ఆసియా దేశాలకు చెందిన 80 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

బీహార్‌లో చలి గాలులకు 22 మంది మరణం

పాట్నా, ఫిబ్రవరి 8— బీహార్‌లో గత నాలుగు రోజులుగా ఉధృతంగా వున్న చలిగాలులకు 22 మంది మరణించారు. దీనితో ఈ ఏడాది చలిగాలులకు మరణించినవారి సంఖ్య 258 అయింది.

పాట్నాలో కన్న అత్యల్ప ఉష్ణోగ్రత 4 2 డిగ్రీల సెంటిగ్రేడ్ వున్నది.

శ్రీ జి. మురహరి

హైదరాబాద్, ఫిబ్రవరి 8— రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ జి. మురహరి రేపు ఇక్కడకు రానున్నారు. ఫిబ్రవరి 11 వ తేదీ ఉదయం ఆయన మద్రాసుకు విమానంలో వెళతారు.

గోర్షియా స్థావరం

(1వ పేజీ తరువాయి)

లను అభివృద్ధి చేయాలన్న అమెరికా — బ్రిటిష్ పథకం పట్ల ఇండియా ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి వర్ అలెక్‌డగ్లస్ హ్యూమ్ విన్న ఇక్కడ చెప్పారు.

హిందూమహాసముద్రంలో సోవియెట్ యూనియన్ శక్తివంతమైన నౌకాదళాన్ని వుంచినప్పుడు ఎవరూ దాచిపెట్ల విరసన తెలియజేయలేదని. తాము అలాంటి చర్య గైకొంటున్నప్పుడు మాత్రం అందరూ విరసన తెలియజేస్తున్నారని హ్యూమ్ అన్నారు.

అమెరికా ధ్రువీకరణ

హిందూమహా సముద్రంలో నౌకలు, విమానాలు ఆగడానికి గార్షియా దీవిలో ఏర్పాటుచేయాలని అమెరికా, బ్రిటన్‌లు సంకల్పించినట్లు అమెరికా విదేశాంగ శాఖ విన్న వాషింగ్టన్ ధ్రువీకరించింది.

న్యూజిలెండ్ వ్యతిరేకత

వెల్లింగ్టన్, ఫిబ్రవరి 8— హిందూ మహాసముద్రంలో గార్షియా దీవిలో నౌకా, విమాన స్థావర నిర్మాణం విషయంలో అమెరికా, బ్రిటన్‌లు ఒప్పందం కుదుర్చుకొనడాన్ని విమర్శిస్తూ న్యూజిలెండ్ ప్రధాని కీత్ హాలిడే ప్రకటన చేశారు.

ఏ దేశమైనసరే హిందూమహాసముద్రంలో సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకొనడాన్ని తాము వ్యతిరేకిస్తామని. బ్రిటన్, అమెరికాల ఈ చర్యవల్ల ఈప్రాంతంలో అగ్రరాజ్యాల పోటీ ఏర్పడి, ఉద్రిక్తత ప్రబలే ప్రమాదం వున్నదని కీత్ హాలిడే పేర్కొన్నారు.

ఫిబ్రవరి 24న సాదత్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ ఫిబ్రవరి 24 25 తేదీలలో ఇండియా సందర్శిస్తారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆహ్వానంపై ఆయన ఇండియా వస్తున్నారు.

ఈజిప్టు ప్రెసిడెంట్ మహమ్మద్ హుసేన్ ఎల్ టొహామీ, శ్రీస్వర్ణ సింగ్‌తో చర్చలు జరిపిన తరువాత కొద్దిసేపటికే సాదత్ పర్యటన గురించిన ప్రకటన వెలువడింది

సాదత్ పర్యటనవల్ల పరిణామాల గురించి, అక్టోబర్ యుద్ధం తరువాత ఏర్పడిన పెట్రోల్ సంక్షోభం గురించి శ్రీమతి గాంధితో చర్చిస్తారని తెలుస్తున్నది సాదత్ ఇండియా రావడం ఇదే ప్రథమం.

శ్రీ స్వర్ణసింగ్‌తో టొహామీ 90 నిమిషాలపాటు జరిపిన చర్చలలో ఆర్థిక పరిస్థితి, పెట్రోల్ సంక్షోభం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినవి.

ఇండియాచే మూడు వికెట్ల నష్టానికి 289 పరుగులు

శ్రీలంకలో జరుగుతున్న క్రికెట్ పోటీలలో

కొలంబో, ఫిబ్రవరి 8— ఇండియా—శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న రెండవ అనధికార క్రికెట్ టెస్ట్ పోటీలో నేడు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా మూడు వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది.

విజ్జీట్రోఫీ క్రికెట్ పోటీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— ఇక్కడి జరిగిన విజ్జీ ట్రోఫీ క్రికెట్ పోటీలలో మొదటి వారిగా నార్త్‌జోన్ వెస్ట్‌జోన్‌పై ఎది వికెట్ తేడాతో నేడు ఓడించి విజయం సాధించింది.

స్కోరు: వెస్ట్‌జోన్ 199.148. నార్త్‌జోన్ వికెట్ నష్టం లేకుండా 344 పరుగులు.

వరంగల్ జిల్లాలో సమ్మక్క జాతర

హైదరాబాద్, ఫిబ్రవరి 8— వరంగల్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల కూలిలు అయిన మేడారంవద్ద రెండేండ్లకు ఒక పర్యాయం జరిగే సమ్మక్క జాతరలో ఐదు రెండు లక్షలమంది యాత్రికులు పాల్గొన్నారు.

ఈ జాతరలో విశేషమేమంటే అక్కడ ఒక దేవాలయం కానీ సమ్మక్క దేవత విగ్రహం కానీ లేవు. కనిపించేవి సమ్మక్క దేవతను ప్రజలు కొలిస్తారు.

ముఖ్యమంత్రి హామీ

(1వ పేజీ తరువాయి)

వుటికీ. అమ్మకంపన్ను, చెక్‌పోస్టులు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు

మిల్లర్లకు హెచ్చరిక

ప్రజలకు నిర్ణీత ధరలకు ఆహార ధాన్యాలు సరఫరా చేయడంలో ప్రొక్యూర్‌మెంట్‌లోగాని, తంపిడీలోగాని ఎవరు సహకరించకపోయినా ప్రభుత్వం వారి యెడల దయా దాక్షిణ్యాలు చూపబోదని ముఖ్యమంత్రి తీవ్రంగా హెచ్చరించారు.

మిల్లర్లు ప్రభుత్వానికి విధేయులుగా మెలగకపోతే, వారినుంచి మొత్తం కిలోలు స్వాధీనం చేసుకోగలమని కూడా ఆయన హెచ్చరించారు.

ధరలు తగ్గిపోగలవని శ్రీ వెంగళరావు ఆశాభావం ప్రకటిస్తూ, ప్రజలకు ఆహార ధాన్యాలు సక్రమంగా అందేటట్లు చేయడానికి ప్రభుత్వం తీవ్రకృషి చేస్తుందని చెప్పారు.

ఎరువుల సమస్య: కాన్ఫరెన్సులకు విజ్ఞప్తి

అందుబాటులో వున్న ఎరువులను సక్రమంగా పంపిణీ అయ్యేటట్లు చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంమీద వున్నదని. అయితే, లభ్యమయ్యే ఎరువులనుంచి దేశం ఆర్థిక ప్రయోజనాలు పొందేట్లు రాష్ట్రపరిధిలో ఎక్కువ పంట కృషి తాము చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

చిన్న రైతుల అభివృద్ధికి తగు కృషి

వ్యవసాయ ఉత్పత్తుల పెంపుకు గట్టి కృషిచేసే సమయంలోనే, చిన్న, మధ్య తరగతి రైతులను ఉద్దేశించి అన్ని రకాల పంటలు పండించేందుకు కనుకూలమైనదిగా కృషి జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ చిన్న వరాల జీవనస్థాయి పెంపుకు దోహదం చేసేందుకు సహకారాభివృద్ధి, కోళ్ళ పెంపకం మున్నగు పథకాలను చేపట్టవలసి వున్నదని ఆయన వివరించారు.

దేశంలోని 20 వ్యవసాయ విశ్వవిద్యాలయాలనుంచి పెక్కుమంది ప్రతినిధులు మూడు రోజులపాటు జరిగే ఈ సమస్యకు హాజరవుతున్నారు పెక్కు ఇతర సంస్థల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

[సంగంజాగర్లమూడిలో నేడు పాలపొడి ఫ్యాక్టరీ శంకుస్థాపన సందర్భంలో ఈ ప్రత్యేక వ్యాసం ప్రచురిస్తున్నాము —ఎడిటర్.]

వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు పాడి పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలు చాలా ఎక్కువగా వున్నాయి వాటి ఉత్పత్తిదారులకు మంచి భవిష్యత్తు వుంది నిర్దిష్టమైన లక్ష్యంతో, ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాల అమలువల్ల పాడి పరిశ్రమ మన రాష్ట్రంలో బృహత్తరమైన ఆహార పరిశ్రమగా ప్రగతిపథంలో పురోగమిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖపాత్ర వహిస్తూ "శ్వేత విప్లవం"లోకి అడుగు పెట్టింది.

ఒక శతాబ్దానికి పూర్వం గ్రామాలలో ఉత్పత్తి అయ్యే పాలకు సమ్మతమైన మార్కెటు సౌకర్యాలు వుండేవికావు. పట్టణ ప్రాంతాల వినియోగదారులకు నాణ్యమైన పాలు దొరకడం క్లిష్టమైన సమస్యగా వుండేది. పాల ఉత్పత్తిదారులను, వినియోగదారులను, మధ్య దళారి వర్తకులు దోచుకునేవారు.

జాతి ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణంలో ప్రణాళికా పథకాల ఆర్థిక ప్రయోజనాలు గ్రామ ప్రజలు అనుభవించాలనే నిర్దిష్ట ఆశయమేకాక, ప్రజారోగ్య సంరక్షణ దృష్టితో పాడి పరిశ్రమ పథకాలు అమలు చేయడం జరిగింది. దీని ఫలితంగా రూ. 4.35 కోట్లతో హైదరాబాద్, విజయవాడ సంయుక్త పాల ప్రాజెక్టు పథకంలో అనతరించింది కృష్ణా డెల్టా ప్రాంతాలలో అదనంగా లభించే పాలు హైదరాబాద్ సికింద్రాబాద్ జంటనగరాలకు సప్లయి చేయడానికిఈ ప్రాజెక్టు అమలుచేయబడింది దీనికి భారత ప్రభుత్వం, యూనిసెఫ్ సంస్థలుకూడా సహాయం చేశాయి.

హైదరాబాదు పాల ప్రాజెక్టు క్రింద సెంట్రల్ డెయిరీ మొదటి దశలో 50,000 లీటర్లు. రెండవ దశలో 2,00 000

శ్రీ బి.వి. సుబ్బారెడి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి

లీటర్ల పాలు. విజయవాడ పాలప్రాజెక్టు క్రింద పాలపొడి ఫ్యాక్టరీ మొదటి దశలో 1.25 000 లీటర్ల పాలు రెండవ దశలో 2 50 000 లీటర్ల పాలు నిర్వహించడానికి పథకాలు తయారై అమలు జరుగుతున్నవి.

రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి అర్పుచేసిన సంవత్సర ప్రణాళికా నిధులు

	రూపాయలు	
1. రెండవ ప్రణాళిక	34 43 లక్షలు	
2. మూడవ ప్రణాళిక	247 53 ,,	
3 మూడు సంవత్సర ప్రణాళికలు	187 00 ,,	
4. వార్షిక ప్రణాళిక	356 00 ,,	
ఎ తెలంగాణా ప్రాంతీయ కమిటి నిధులు	131 00 ,,	510 00
బి. ఇండియన్ డెయిరీ కార్పొరేషన్ నిధులు	23 00 ,,	
5. బదివ ఎంబవర్స ప్రణాళికనిధులు (ఎతిపాదన)	800 00 ,,	

హైదరాబాద్ డెయిరీ 1967 జనవరిలో ప్రారంభించబడింది. అప్పుడు రోజూ 31 000 లీటర్లతో ప్రారంభమై 1971 లో 80 000 లీటర్లకు పైగా పాలు సేకరించే మొదటి దశ లక్ష్యాన్ని అధిగమించాలిగిండి. తమిళనాడు ఈ డెయిరీకి అనుబంధంగా పాడ్‌నగర్, భువనగిరి, కడాల్, గజ్వేల్, జహీరాబాద్, మహబూబ్‌నగర్‌లో 12 000 లీటర్ నిర్వహణ శక్తిగల ఆరు పాల బిల్డింగ్ సెంటర్లు, 4000 లీటర్ నిర్వహణ శక్తిగల ఆరు కూలింగ్ సెంటర్లు, అలేరు చిట్యాల, కిల్లకుర్తి, మహబూబ్‌నగర్, వర్ధమానపురం మండలాలలో పని చేస్తున్నాయి. హైదరాబాదు చుట్టుప్రక్కల 100 మైళ్ళ లోపు సుమారు 1660 గ్రామాల నుంచి. 385 పాల సేకరణ కేంద్రాల ద్వారా, 25 పాల మార్గాలలో దాదాపు 27.000 మంది ఉత్పత్తిదారులు పాలు సేకరించబడుతున్నాయి. జంట నగరాలలో రోజూ 70.000 లీటర్ల పాలు

రాజాం గ్రామ పంచాయతి, శ్రీకాకుళం జిల్లా

1974-75 సం॥రం గుత్తల వేలం నోటీసు

రాజాం గ్రామ పంచాయతికి చెందిన ఈ క్రింది గుత్త వస్తువులలో 1974-75 సం॥ రంకు దుమములు వసూలు చేసుకొనేహక్కు గుత్తలు పదవ పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే గాని లేదా వారి అనుమతి పొందియున్న వారిచే గాని తేది 18-2-1974 మధ్యాహ్నం గం॥ 3-00 నిల॥ నుండి వరకు కార్యాలయములో బహిరంగ వేలం చేయబడును. వేలం పాటలో అవసరమైన సాల్వెన్సీ సర్టిఫికెట్లు దాఖలు చేసి డిపాజిట్లు చెల్లించి అర్హతపొంది పాల్గొనవచ్చును. వరతులు. వివరములు పగలు ఆఫీసునుండి పొందవచ్చును. పాటలు భాయర్చుటలో తుది నిర్ణయము పంచాయతీ వారిదై యున్నది.

వ.నెం.	గుత్త వివరం	ధరావత్తు పైకము
1.	రోజువారీ మార్కెట్టులో దుమములు వసూలుచేసుకొనే హక్కు గుత్త పొందుటకు	రూ. 200/-
2.	బండ్ల పెట్టలలో దుమములు వసూలుచేసుకొనే హక్కు గుత్త పొందుటకు	200/-
3.	బస్సుల స్టాండులో దుమములు వసూలుచేసుకొనే హక్కు గుత్త పొందుటకు	200/-
4	బంతువర శాలలో దుమములు వసూలుచేసుకొనే హక్కు గుత్త పొందుటకు	50/-

సి॥హెచ్. కొండలరావు,
కార్యనిర్వహణాధికారి
గ్రామ పంచాయతీ, రాజాం.

తేదీ 5-2-1974

చీరాల మునిసిపాలిటీ

స్వల్పకాలిక టెండరు నోటీసు

